ఈ రహదారిపై ప్రయాణించవద్దు..

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని రావూరుపాడు గ్రామస్తులు రహదారి సమస్యపై వినూత్నంగా తమ ఆవేదనను అధికారులకు తెలిపారు. ఊరిలో ఉన్న రహదారిపై ప్రయాణం ప్రాణాలతో చెలగాటం అంటూ గ్రామంలో శనివారం హెచ్చరికతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ రహదారి విషయంపై గతంలో ఒకసారి గ్రామస్తులు ఎన్నికలను కూడా బహిష్కరించారు. మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపిటిసి హరిబాబు తెలిపారు. రహదారి సమస్యను పరిష్కరించాలనే తప్ప రాజకీయ దురుద్దేశం కాదన్నారు.

గ్రామస్తులు ఏర్పాటు చేసిన పెట్టిన ఫ్లెక్సీ

సర్కారుపై పోరులో కలిసి రావాలి

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు రైతులు పోరుబాటలో భాగస్వాములు కావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉభయ గోదావరి జిల్లాలో చంద్రబాబు చేపట్టిన పర్యటన శనివారం మూడో రోజుకు చేరుకుంది. శుక్రవారం రాత్రి బివిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో బస చేసిన చంద్రబాబు శనివారం ఉదయం రోడ్డు మార్గాన కొవ్వూరు మీదుగా చాగల్లు మండలంలోని చాగల్లు గ్రామం, నందిగంపాడు, ఊనగట్ల, ఎస్.ముప్పవరం, బ్రాహ్మణగూడెంలో ఉదయం పర్యటించారు. మధ్యాహ్న భోజనం అనంతరం గణేష్ చౌక్, తిమ్మరాజుపాలెం, కాటకోటేశ్వరం, అనంతరం సమిశ్రగూడెం చేరుకున్నారు. రైతులు తమ ఇబ్బందులను చంద్రబాబుకు ఒకొక్కరుగా వివరించారు. తడిసిన వరి ధాన్యాలను చంద్రబాబు పరిశీలించారు. ప్రభుత్వం ఆదుకోకుంటే కోలుకోలేమని రైతులు చంద్రబాబు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమిశ్రగూడెంలో రైతులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. జగన్ ప్రభుత్వం 72 గంటల్లో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో అప్రమత్తం కావల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉదని గుర్తు చేశారు. గతంలో పంటలకు ఇన్సూరెన్స్ చేసేవాళ్లమని, రాష్ట్ర ప్రభుత్వం, రైతు, కేంద్రం కలిసి ఇన్సూరెన్స్ చెల్లించేదని అన్నారు. ఈ రోజు క్రాప్ ఇన్సూరెన్స్ తీసేశారని మండిపడ్డారు. నాడు అసెంబ్లీలో ఇలాగే ఇన్సూరెన్స్ కట్టకుండా కట్టాను అని చెప్పారని తెలిపారు. ఆనాడు అసెంబ్లీలో పోడియం వద్ద కూర్చుని నిరసన చేశాననని, అప్పుడు రాత్రికి రాత్రి డబ్బు కట్టారని గుర్తు చేశారు. ఈ రబీ పంటకు ఇన్సూరెన్స్ కట్టి ఉంటే రైతులకు కాస్త భరోసా లభించేదని అన్నారు. గోదావరి జిల్లాల్లో 40 నుంచి 50 శాతం పంట ఇప్పటికీ పొలాలు, కళ్లాల్లో ఉందని అన్నారు. ధాన్యం తడిసి, పంట నీట మునిగి రైతులు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోందన్నారు. తాను పర్యటనకు రావడంతో హడావుడిగా కొనుగోలు ప్రారంభించిందని, ఈ కొనుగోలులోనూ నిర్దిష్టత కొరవడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌలు రైతుల్లో దేశంలో ఎపి రెండో స్థానంలో ఉందని, కౌలు రైతుల్లో ఎక్కువ మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసిలేనని జగన్ వారిని పొట్టనపెట్టుకుంటున్నారని అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు బూరుగపల్లి వీర్రాఘవులు, నాదెళ్ల శ్రీరాం చౌదరి (నాని), బొల్లిన శివనాగేంద్ర, ఆళ్ల హరిబాబు పాల్గొన్నారు.

చాగల్లులో రైతులతో మాట్లాడుతున్న చంద్రబాబు

పిటిఐ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాజహేంద్రవరం

సమగ్ర శిక్ష పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల సమస్యలు పరిష్కరించాలని, వారిని ప్రభుత్వ హామీ ప్రకారం రెగ్యులర్ చేసి వేతనాలు పెంచాలని పార్ట్ టైం ఇనస్ట్రక్టర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది. శనివారం రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రం వద్ద గల అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవేంద్ర మాట్లాడారు. రూ.4000లతో విధుల్లో చేరిన ఆర్ట్, క్రాఫ్ట్ ఉద్యోగులు అనేక పోరాటాలు చేసి రూ.14000కు వేతనాలు పెంచుకోగలిగామన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలతో పోలిస్తే ఈ వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టతరంగా ఉందని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పార్ట్‌టైమ్‌గా ఉద్యోగంలో చేరిన తమను ఫుల్ టైం విధులు నిర్వర్తించాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఆర్ట్స్, క్రాఫ్ట్‌కు ఎలాంటి సిలబస్, మెటీరియల్, నిధులు కేటాయింపు లేవన్నారు. జగనన్న విద్యాకానుక కిట్లు స్కూల్స్‌కు అందించేందుకు ఇనస్ట్రక్టర్స్‌ను హమాలీలు మాదిరిగా వాడుతున్నారన్నారు. వేసవి సెలవుల్లో సైతం సెలవల్లేకుండా విధులు నిర్వహిస్తున్నామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ మాట్లాడుతూ ఉద్యోగులు సమస్యలపై ఐక్యంగా పోరాడాలని, వారి పోరాటానికి సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో పిటిఐ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మల్లేశ్వరి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కె.రామ్మోహన్, జిల్లా అధ్యక్షులు మిరప రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి.పూర్ణిమరాజు మాట్లాడారు. అనంతరం డిఇఒ అబ్రహాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి మోహిని, కోశాధికారి దుర్గా ప్రసాద్, సహాయ కార్యదర్శి జి.సురేష్, పివివి.సత్యనారాయణ మూర్తి, టి.రాంబాబు, కె.రామ్‌ప్రసాద్, టి.వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సత్యానందం, ప్రియదర్శిని, గీత, వరలక్ష్మి, సలోమి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పిటిఐ ఉద్యోగులు, నాయకులు

జలజీవన్ నిర్మాణ స్థలాల పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

పురుషోత్తపట్నంలో శనివారం ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ టి.గాయత్రీ దేవి పర్యటించారు. రాజానగరం నియోజకవర్గంలో ఇంటింటికి గోదావరి జలాలు అందించడానికి మంజూరైన రూ.215 కోట్లతో చేపట్టిన పనులకు భవిష్యత్ అవసరాల దష్ట్యా ఇన్‌టేక్ వెల్ నిర్మాణం, హెడ్ వర్క్స్ నిర్మాణం చేపట్టాల్సిన ప్రాంతాలను గాయత్రీదేవి పరిశీలించారు. పరిశీలనలో భాగంగా పోలవరం ఎగువ కాపర్ డ్యామ్, దిగువ కాపర్ డ్యామ్, పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు అందించడానికి జల్ జీవన్ మిషన్‌లో పనులు త్వరలోనే పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.శ్రీనివాస్, డి.బాలశంకర్రావు, రవి కుమార్, అవినాష్, సుబ్బారావు, సతీష్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట వివరాల సేకరణ

ప్రజాశక్తి -అనపర్తి

అకాల వర్షాల కారణంగా మండలంలోని దెబ్బతిన్న పంట వివరాలను సేకరిస్తున్నట్లు వ్యవసాయ అధికారి బి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ రబీ సీజన్‌లో మండల పరిధిలో 9,200 ఎకరాల్లో రైతులు సాగు చేపట్టగా ప్రస్తుతం 80 శాతం కోతలు పూర్తయినట్లు ఆయన చెప్పారు. వర్షాల కారణంగా 260 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిం దని, అదేవిధంగా కల్లాల్లో ఉన్న సుమారు 2,500 మెట్రిక్ టన్నుల ధాన్యం పాడైనట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని తెలిపారు.

బాధితులకు సిఎం సహాయనిధి

ప్రజాశక్తి -అనపర్తి

ఆరోగ్యశ్రీ వర్తించని అనారోగ్య సమస్యలకు సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ పేదలను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదు కుంటున్నారని అనపర్తి ఎంఎల్‌ఎ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. వైసిపి కార్యాలయంలో శనివారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రూ.2.9 లక్షల విలువైన చెక్కులను అనారోగ్య పీడితుల కోసం అందజేశారు. ఎఎంసి ఛైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకష్ణారెడ్డి, జంగా వీరవెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మంచి చేసే దిశగా ప్రభుత్వం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి ప్రతి అడుగులోనూ రైతులకు మంచి చేసే దిశగానే ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం అడుగులు వేస్తోందని హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. శనివారం తన కార్యాలయం నుంచి మంత్రి ఒక వీడియో సందేశం విడుదల చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ప్రతి అడుగులోనూ రైతుకు అండగా నిలుస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా పనిచేస్తున్నామన్నారు. ఆర్‌బికెల ద్వారా విత్తనం దగ్గర నుంచి పంట విక్రయం వరకూ అన్ని సేవలు రైతు ఇంటి ముంగిటే అందిస్తున్నామన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు రైతులను మభ్యపెట్టే పనిలో ఉన్నారని, ఎంత ప్రయత్నించినా ప్రతిపక్షాల కుయుక్తులు పని చేయవని ఆమె విమర్శించారు. రైతులందరికీ జగనన్న ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి సమీక్షలు నిర్వహించి ప్రతి గింజనూ కొనాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఏ రైతు పండించిన పంటకూ ఇబ్బంది కలుగకుండా రంగుమారిన, తడిసిన ఏ ధాన్యాన్నైనా కొనుగోలు చేయండని మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రాజధాని భూముల్లో అక్రమాలు, విధాన నిర్ణయాల్లో తప్పులపై సిట్ విచారణకు సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వడంతో ప్రజల దష్టిని మరల్చడానికే ప్రతిపక్ష చంద్రబాబు నేత పర్యటనలు చేస్తున్నారే తప్ప రైతులపై ప్రేమతో కాదని తెలిపారు. ఏదో రకంగా రాజకీయం చేసి వాళ్ల పార్టీ ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. చివరికి ప్రతిపక్ష నేతకు రక్షణగా వచ్చిన పోలీసుల మీద నిందలు వేయడం దారుణమన్నారు. ప్రతిపక్ష పార్టీ వాళ్ల రాజకీయ లబ్ధికోసం రైతులను వాడుకుంటున్నారని తెలిపారు. గోనె సంచుల ఖర్చు, హామాలీల (లేబర్) ఛార్జీలు, రవాణా ఛార్జీలను కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

మొక్కజొన్న రైతులకు పరామర్శ

ప్రజాశక్తి-నల్లజర్ల

రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తీవ్ర నష్టాలకు గురైన రైతాంగాన్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించి వారిని ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నల్లజర్ల మండలంలో అనంతపల్లి, చోడవరం గ్రామాల్లో పర్యటించారు. మొక్క జొన్న రైతులను పరామర్శించిన సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో జనసేన పార్టీ రైతులకు అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

పది పరీక్షల్లో 70.32 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పదవ తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు 70.32 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల విద్యాశాఖ శనివారం పదో తరగతి ఫలితాలు విడుదల చేసిన విషయం విదితమే. 2022-2023 విద్యా సంవత్సరంలో జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 22,465 మంది హాజరవగా, 15,798 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలుర కంటే బాలికలు మెరుగైన ఉత్తీర్ణతను నమోదు చేసుకున్నారు. జిల్లాలో 11,334 మంది బాలురకు గాను 7,641 మంది (67.42 శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో 11,131 మంది హాజరు కాగా 8,157 (73.28 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 11,410 మంది ప్రథమ స్థానంలో, 2,875 మంది ద్వితీయ స్థానంలో, 1513 మంది తతీయ స్థానంలో నిలిచారు. ఉత్తీర్ణత సాధించని వారి కోసం జూన్ 2 నుంచి 10 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు కోసం మే 7 నుంచి మే 17 వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజులు సంబంధిత స్కూల్ హెచ్‌ఎంలకు చెల్లించాలి. రూ.50 అపరాధ రుసుం చెల్లించి మే 18 నుంచి 22 వరకు చెల్లించే అవకాశం కల్పించారు. ఉత్తీర్ణత సాధించలేక పోయిన విద్యార్థులు సప్లిమెంటరి పరీక్షకు హాజరైతే రెగ్యులర్ విద్యార్థుల మాదిరిగానే సర్టిఫికేట్ జారీ చేస్తామని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఇఒ అబ్రహాం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు.

విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాకు చెందిన 10 వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత వివరాలను డిఇఒ ఎస్.అబ్రహాం కలెక్టర్‌కు నివేదించారు. ఉత్తీర్ణత సాధించని వారి కోసం జూన్ 2 నుంచి 10 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా విద్యా సంవత్సరం

రానున్న నూతన విద్యా సంవత్సరాన్ని ప్రణాళికాబద్ధంగాప్రారంభించాలని అర్బన్ రేంజ్ డిఐ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్ కుమార్ హెచ్‌ఎంలను ఆదేశించారు. స్థానిక ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంలు, మెప్మా ఎపిఎం, సిఆర్‌పిలు, ఎడ్యుకేషన్ సెక్రటరీలు, వార్డు ఎమినిటీ సెక్రటరీలతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా విద్యాశాఖ అధికారులతో జరిపిన టెలికాన్ఫరెన్స్‌లో అంశాల ఆధారంగా రూపొందించిన కార్యాచరణను వివరించారు. రానున్న విద్యా సంవత్సరానికి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు చేపట్టాల్సిన కార్యక్రమాలను సమగ్రంగా వివరించారు. పాఠశాల ఆవాస ప్రాంతాల్లో బడి ఈడు గల పిల్లలను ముందుగా 8వ తేదీ నుండి 12వ తేదీ వరకూ సెన్సస్ రిజిస్టర్‌లను అప్డేట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు జయంతి శాస్త్రి, జె.శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్, కుమారి, కోటేశ్వరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో విద్యార్థులకు మిఠాయిలు పంచుతున్న ఎంఎల్‌ఎ తలారి

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

రాజమహేంద్రవరం నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మున్సిపల్ పాఠశాలలు 12, ప్రభుత్వ పాఠశాలలు 3 కలిపి మొత్తం 15 స్కూళ్లలోని 104 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. **గోపాలపురం** మండలంలో 49.8 ఉత్తీర్ణత శాతం సాధించారు. మండలంలో జగన్నాధపురంచ జెడ్‌పి హెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థిని పుప్పుల హర్షవర్ధని 577 మార్కులతో ప్రథమ స్థానం సాధించినట్లు ఎంఇఒ జి.శ్రీనివాసరావు తెలిపారు.

మండలంలో ప్రైవేట్ కళాశాలలు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నాయని పాఠశాలలు యాజమాన్యాలు తెలిపాయి. సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని నిడదవోలు నవ్య వెంకట సాయి 586 మార్కులతో ప్రథమ స్థానం, గోపాలపురం శార్వాణి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని దాసుపర్తి ఆనంద్ 582 మార్కులతో ద్వితీయ స్థానం, వేలచింతలగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన పాముల అభినయశ్రీ 577 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

కడియం మండలంలో 75.5 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఇఒ వి.లజపతిరాయ్ తెలిపారు. మండలంలోని 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 792 మంది పరీక్షకు హాజరు కాగా, 598 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. **సీతానగరం** మండలంలో 67 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు హాజరైన 671 విద్యార్థులకు గాను 451 మంది ఉత్తీర్ణత సాధించారు. **చాగల్లు** మండలంలో 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 467 మంది విద్యార్థులు 246 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఇఒ వి.ఖాదర్ బాబు తెలిపారు. **గోకవరం** మండలంలో 49 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఇఒ బి.గైరమ్మ తెలిపారు. మండలంలో 7 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలు రెండు ఎపి రెసిడెన్షియల్ పాఠశాలకు 725 మంది విద్యార్థులకు గాను 357 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

వేలివెన్ను అన్నపూర్ణ విద్యార్థుల ప్రతిభ

ఉండ్రాజవరం అన్నపూర్ణ విద్యార్తులు మంచి ప్రతిభ కనబరిచారని విద్యాసంస్థల డైరెక్టర్ నందిగం భాస్కరరామయ్య తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను కరస్పాండెంటు నందిగం వెంకట సీతారామయ్య, హైస్కూలు ఇన్‌ఛార్జి అల్లూరి శ్రీనివాస్ అభినందించారు. వేలివెన్ను శశి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి, రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచారని శశి విద్యా సంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ తెలిపారు. 600 మార్కులకు గాను పుట్టా సాయి శ్రావణి 597 మార్కులతో రాష్ట్రంలో అగ్రస్థానం సాధించిందన్నారు. 594 మార్కులతో సాయి మధుప్రియ, చిట్టిది రిషిధర్ సాయి 592 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను వైస్ ఛైర్మన్ లక్ష్మీ సుప్రియ అభినందించారు. మండలంలో 55.47 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఇఒ పివిఎస్.నాగరాజు తెలిపారు. **తాళ్లపూడిలోని** మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం విజయం సాధించినట్లు కరస్పాండెంట్ వివి.అనీష్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారని తెలిపారు. మండలంలోని 12 ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల నుండి 532 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 334 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఇఒ వివేకానంద తెలిపారు. **దేవరపల్లి** ఉత్తమ ఫలితాలు సాధించిన దేవరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అభినందించారు. పార్టీ కార్యాలయంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంత ఘనతలు సాధించడం ఏ ప్రభుత్వంలో లేదని ఈ ప్రభుత్వంలోనే సాధ్యమయ్యిందని అన్నారు. **రాజానగరం** మండలంలో 584 మార్కులతో హర్షవర్ధన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి నల్లమోలు శ్రీరామ్ ప్రథమ స్థానం, 581 మార్కులతో దివ్య పబ్లిక్ స్కూల్ విద్యార్థి నీతా ఆదిత్య రామ్ ద్వితీయ స్థానం, హర్షవర్ధన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కె.హర్షిత 570 మార్కులతో తతీయ స్థానం సాధించారు. **రాజమహేంద్రవరం రూరల్** కస్తూర్బా గాంధీ బాలికోన్న పాఠశాల విద్యార్థిని ఎండి.కరీమున్నీసా బేగం అత్యధికంగా 564 మార్కులు సాధించింది. రెండో అత్యధిక మార్కులను కె.లాస్య ప్రవల్లిక 563 మార్కులను సాధించింది. **కొవ్వూరు రూరల్** వాడపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కునపురెడ్డి సత్య అనూష దుర్గ 585 మార్కులతో ప్రథమ స్థానం, ప్రైవేట్ విద్యాసంస్థలైన చైతన్య పాఠశాలకు చెందిన నెక్కంటి శ్రీవర్ష 594 మార్కులు, నారాయణ పాఠశాలకు చెందిన వలివేటి జాస్మతి 590 మార్కులు సాధించారు.

ఆకాంక్ష కుమార్ (ప్రథమ)

లహరి సాయి (ద్వితీయ)

తాళ్లపూడిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మోంటిస్సోరి విద్యార్థులు

సాయి (ప్రథమ)

ఆనంద్ (ద్వితీయ)

అభినయ (తృతీయ)

గోపాలపురంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

కార్టూ'నిజం'

చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదు

రాజమహేంద్రవరం రూరల్ : సామాన్యులన్నా ఆఖరికి ప్రజలంటే కూడా విలువలేని చంద్రబాబు రైతులను ఓదార్చడానికి వచ్చారంటే ప్రజలెవరూ నమ్మడం లేదని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. శనివారం ఆయన ఆనంద్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నగరంలో అడుగు పెట్టారంటే నగర ప్రజలు భయపడుతున్నారన్నారు. గత పుష్కరాలకు తన ప్రచార ఆర్భాటం కోసం చేసిన హంగామాలో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగి 29 మంది మృతి చెందారని అన్నారు. కనీసం ఆ మృతుల కుటుంబాలను చంద్రబాబు కనీసం పరామర్శించారా అని ఎంపీ భరత్ ప్రశ్నించారు.

బాధ్యతగా విధులు నిర్వహించండి

అనపర్తి : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లుగా ఎంపికైన వారు బాధ్యతగా పని చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఎంపికైన అంగన్‌వాడీ సిబ్బందికి ఆయన శనివారం నియామకపు పత్రాలు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో సమూల మార్పులకు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

ఎకరానికి రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి -అనపర్తి

అకాల వర్షా లకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామ్కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అనపర్తి మండలం కుతుకులూరులో అకాల వర్షాలకు తడిసి, రంగుమారి, మొలకెత్తిన ధాన్యం రాశులను పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారు. రైతు కష్టాల్లో ఉన్నా అధికార పక్ష నాయకులు, అధికారులు పలకరించకపోవడం దురదష్టకరమన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనందున రైతు ప్రకతి విపత్తుకు నష్టపోయాడన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే విపత్తు నుంచి తప్పించుకునే వారన్నారు. బొండాలు ధాన్యం కాక సన్నాల రకం కొంటామని అధికారులు చెబుతూనే అనేక ఆంక్షలు పెడుతున్నారు. నూక, తేమశాతం ఎక్కువ ఉందంటున్నారన్నారు.

మోడీ, జగన్ గద్దె దిగే వరకూ పోరాటం

ప్రజాశక్తి-గోపాలపురం

దేశంలో ప్రజాస్వామ్యాన్ని లౌకిక వ్యవస్థను పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ గద్దె దిగాలని, దీనికోసం సిపిఐ దశలవారీగా పోరాటం నిర్వహిస్తుందని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ పిలుపు నిచ్చారు. శనివారం భీమోలులో సిపిఐ పాదయాత్రలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో నియంత్రత్వ పాలన సాగుతుందన్నారు. రాజ్యాం హక్కులు హరిస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, వి.కొండల రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

ఇటీవల హత్యకు గురైన ధవళేశ్వరం గ్రామం, కంచర్ల లేన్‌కు చెందిన అండుబోయిన రాజేశ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల సాయం చేసింది. రాజానగరం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా, వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ శనివారం రాజేష్ తల్లికి ఆర్థిక సాయం చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా చందన మట్లాడుతూ ఈ సంఘటన జరిగిన వెంటనే వైసిపి జిల్లా అధ్యక్షుడు రాజా, తాను వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు విషయం వివరించగా తక్షణమే ఆయన స్పందించి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి రూ.పది లక్షల మంజూరు చేశారని చెప్పారు. వారి కుటుంబానికి ఏ సహాయం కావాలన్నా తక్షణమే తాము, స్థానిక నాయకులు అందుబాటులో ఉంటారని చందన తెలిపారు.

ఎంపీ భరత్‌ను కలిసిన నూతన డిఎస్‌పిలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం నగర సౌత్ జోన్ డిఎస్‌పి కె.శ్రీనివాసులు, ట్రాఫిక్ డిఎస్‌పి ఎం వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎంపీ మార్గాని భరత్ రామ్‌ను శనివారం కలిశారు. స్థానిక విఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ భరత్‌ను డిఎస్‌పి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరిద్దరినీ ఎంపీ భరత్ అభినందించారు.

కృష్ణారావుకి వాసిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

మూల్ నివాసీ సంఘ్ జాతీయ అధ్యక్షులు నయనాల ఆంధ్రప్రదేశ్ కష్ణారావును రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ శనివారం పరామర్శించారు. సిఎఫ డి పబ్లికేషన్స్ అధినేత కెఎన్.వెస్లీ, చక్రధర్ హాస్పటల్స్ అధినేత విఠల్ కూడా పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన కష్ణారావు రాజమండ్రిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణారావును నేతలు పరామర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

నేరాలు ఘోరాలు

బైకు అదుపు తప్పి ఇద్దరు మృతి

ప్రజాశక్తి -కరప

కరప మండలం పెనుగుదురు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆవును ఢీకొట్టిన సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందినట్లు కరప పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన పిచ్చేటి రమేష్ (22), షేక్ సుల్తాన్ సాహెబ్ (21)సంలు కలిసి శుక్రవారం అర్ధరాత్రివ రాత్రి కాకినాడ వైపు నుండి పెనుగుదురు వైపు మోటారు సైకిల్ పై వస్తుండగా నడకుదురు గ్రామంలో గురజానపల్లి సెంటర్ వద్దకు రాత్రి 12.15 గంటలకు వచ్చేసరికి, అక్కడ రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఆవు అకస్మాత్తుగా రోడ్డు మీదకు పరిగెత్తుకుని రావడంతో రమేష్, సుల్తాన్ సాహెబ్ లు మోటార్ సైకిల్తో సహా ఆవును ఢీకొని కింద పడటంతో వారి తలకు బలమైన గాయాలు కావడంతో వాళ్లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి మృతుడు రమేష్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరప ఎస్ఐ ఎస్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణం

ప్రజాశక్తి -కరప

నడకుదురు గ్రామం రహదారిపై బస్సు ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. నడకుదురు గ్రామానికి చెందిన రావాడి నాగేశ్వరరావు (45) శుక్రవారం రాత్రి ఇండిగ్రస్ భోజనం చేసి కాకినాడ సినిమా చూడడానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా అర్ధరాత్రి సుమారు 12:30 గంటలకు నడకుదురులో శ్రీమణికంఠ ఎంటర్ప్రైజెస్ దగ్గర రోడ్డు దాటుతుండగా రామచంద్రపురం వైపు నుంచి కాకినాడ వెళుతున్న ఆర్టీసీ గరుడ బస్సు వచ్చి నాగేశ్వరరావును ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో నాగేశ్వర రావుకు తీవ్ర గాయాలు అయ్యి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని అన్న యండమూరి మణి ఇచ్చిన ఫిర్యాదుపై కరప ఎస్ఐ ఎస్.రామకృష్ణ కేసు నమోదు చేశారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిధి సామర్లకోట రహదారిలోని ప్రసన్నాంజనేయ నగర్ సమీప పొలాల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 35 నుండి 40 సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు. ఎస్ఐ వి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యానాం వార్తలు

అధికారులతో మాట్లాడుతున్న భీమ్ నగర్ వాసులు

శ్మశానవాటిక స్థలంలో చేపల మార్కెట్ నిర్మాణం..
అడ్డుకున్న భీమ్ నగర్ గ్రామస్తులు

ప్రజాశక్తి - యానాం

యానాం - కనకాలపేట బైపాస్ రహదారి ముఖద్వారాన్ని ఆనుకుని ఉన్న భీమ్నగర్ దళితుల శ్మశానవాటిక స్థలంలో చేపలమార్కెట్ షెడ్లు వేయడానికి అధికారులు ప్రయత్నించగా స్థానికులు తెలియచేయడంతో శనివారం భీమ్నగర్ దళితులు ఆ ప్రాంతానికి చేరుకుని అధికారులతో వాగ్వాదానికి దిగి అడ్డుకున్నారు. ఆర్ఏఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ డిజ్ గోయల్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు సూర్యకాంత్, పువ్వల వీరభద్రస్వామి శ్మశాన వాటిక వద్దకు వచ్చి అక్కడ స్థలాన్ని పరిశీలించారు. దశాబ్దాలుగా రెవెన్యూ రికార్డుల్లో సైతం స్పష్టంగా పేర్కొన్న భీమ్ నగర్ హిందూ శ్మశానవాటికలో అన్ని దళిత గ్రామాలకు చెందిన వారు అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నారని వారు తెలిపారు. రూ.5కోట్లతో యానాం పట్టణంలో భాగంగా గాంధీ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారని కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులు అక్కడ చేపలవ్యాపారాలు చేసుకుంటున్నారు. అక్కడ వదిలేసి తిరిగి మార్కెట్లకు దళితుల శ్మశాన వాటి కను కేటాయించాలని కోరడం సరికాదని స్పష్టం చేశారు. శ్మశానవాటికను ఆక్రమిస్తే ఎస్సి, ఎస్టి జాతీయ కమిషన్కు పిర్యాదు చేస్తామని, తీవ్రస్థాయిలో అందోళన చేస్తామని వారు హెచ్చరించారు. దీంతో అధికారులు వెనుదిరిగారు.

అధికారులు, దళితవాడ ప్రజలకు వాగ్వాదం

దళితవాడ మీదుగా మురుగునీరు మళ్లించొద్దు...

డ్రైయిన్ నిర్మాణాన్ని అడ్డుకుని దళితుల ఆందోళన

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో ఎప్పటి నుంచో యథావిధిగా వెళుతున్న డ్రెయినేజీని మళ్లించి కొత్తగా శనివారం దళితవాడలపై మురుగు నీరును వెళ్లించడానికి డ్రైనేజ్ నిర్మాణానికి అధికారులు, పంచాయతీ సిబ్బంది రోడ్డును తవ్వి నిర్మాణ పనులు చేపట్టగా దళిత వాడ ప్రజలు శనివారం నిర్మాణాన్ని అడ్డుకున్నారు. గతంలో మాదిరిగా పాత డ్రెయినేజిలో మురుగునీరు వెళ్లాలంటూ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ యథావిధిగా దళిత వాడలపై మురుగునీరు నెట్టేందుకు గ్రామ వైసిపి నాయకులు, పంచాయతీ అధికారులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని అధికారులకు తెలిపారు. దీంతో కొద్ది సేపు అధికారులతో, వైసిపి నాయకులతో దళితులు వాగ్వాదానికి దిగారు. ఎంపిడిఒ మద్దిపాటి రామకృష్ణ ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోకుండా ఈ విధంగా పోలీసులు, రెవెన్యూ, అడ్మిన్యూస్ అధికారి జి.సుబ్బలక్ష్మి పంచాయతీ కార్యదర్శి లను అడ్డం పెట్టుకొని నిర్మాణం చేయడం తగదని స్పష్టం చేశారు. తక్షణం దీన్ని అరికట్టకపోతే ఆందోళనకు దిగు తామని దళితవాడ ప్రజలు హెచ్చరించారు. అయితే అధికారులు వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు సర్ది చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది.

కష్టం... నష్టం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా రైతాంగాన్ని అకాల వర్షాలు నట్టేట ముంచేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రబీ సీజన్ ముగిసిన విషయం విదితమే. ప్రతి ఏటా ఏప్రిల్ మొదటి వారం నుంచే కొనుగోలు ప్రారంభించటం ఆనవాయితీ. ఈ ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం ఓవైపు, ప్రకృతి వైపరీత్యం మరో వైపు రైతులను నిండా ముంచేశాయి. జిల్లాలో 60శాతం పంటలు కోతలు పూర్తి కాగా మరో 40 శాతం కోతలు జరగాల్సి ఉంది. గత వారం రోజులుగా వర్షాలు కురవటంతో ఉమ్మడి జిల్లాలో ధాన్యం ఎక్కడికక్కడే తడిచి పోయింది. ఈ పరిస్థితులల రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుంది. తడిచిన ధాన్యం తరలింపునకు త్వరిత గతిన చర్యలు చేపట్టినా కొనుగోలులో నిర్ధిష్టత కొరవడింది. దీంతో తేమ శాతం, తాలు పేరుతో కటింగ్ పేరు చెప్పి అదనంగా కొలవటం ప్రారంభించారు. రైతులు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులలో చిత్తశుద్ది కొరవడిందనే ఆవేదన వ్యక్తమవుతోంది. రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని తిరిగి జవాబివ్వటం అధికార యంత్రాంగం వైఫల్యాన్ని దర్పణం పడుతోంది. మొత్తం మీద బస్తాకు రూ.700 లేదా రూ.800లకు మించి లేకపో వటం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. ఎకరా సాగుకు అక్షరాలా రూ.30,000 వెచ్చించారు. 40 బస్తాలు దిగుబడి వచ్చిది. ధాన్యం తడిచిందనే సాకుతో కటింగ్లు విధించటంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితులు లేవని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను ఆదుకోవాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే ప్రభుత్వం ఏ మేరకు తన చిత్తశుద్ధితో వ్యవహరించి రైతులను ఆచరణలో తెలియజేయాల్సిన బాధ్యత ఉంది.

● పొలిటికల్ హీట్

తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతల్లో ఒకటైన ఆదిరెడ్డి కుటుంబంపై వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మాజీ ఎంఎల్ సి ఆదిరెడ్డి అప్పారావు, తెదేపా నాయకులు ఆదిరెడ్డి వాసులను గత ఆదివారం సిఐడి పోలీసులు అదుపులోకి తీసుకోవటం అనంతరం సెంట్రల్ జైలుకు రిమాండ్కు తరలించిన విషయం విధితమే. ఆ కుటుంబానికి చెందిన జగజ్జననీ ఫైనాన్స్ సంస్థలో జరిగిన అక్రమ ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ నెలాఖరులో జిల్లా కేంద్రంగా తెదేపా ఆధ్వర్యంలో మహానాడు నిర్వహించనున్న విషయం విధతమే. ఈ నేపధ్యంలో ఏర్పాట్లు ప్రక్రియ జరుగుతోంది. ఈ ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరిస్తున్నారని, అదే విధంగా ఇటీవల జరిగిన ఎంఎల్సి ఎన్నికలలో వైసిపికి వ్యతిరేకంగా ఆదిరెడ్డి భవాని ఓటేశారనే కారణంతో ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడిందని టిడిపి నేతలు చెబుతున్నారు. మరో వైపు తేదేపా అధినేత జిల్లాలో మూడు రోజులు పర్యటించారు. ఈ పర్యటనను అడ్డుకునేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అన్నదాతలను ఆదుకోవాలంటూ ఇక్కడి నుంచే చంద్రబాబు రాష్ట్ర వ్యాప్త పోరుకు ప్రణాళిక రూపొందించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ నేపధ్యంలో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వ్యక్తమవుతోంది.

● ఘనంగా కార్మిక దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు ఆ కార్యక్రమాలు నాయకత్వం వహించి జిల్లాలో కార్మిక శక్తిని మరో సారి చాటారు. జిల్లా కేంద్రాల్లో ప్రధాన వీధులను ఎర్రతోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. జిల్లా కేంద్రాలలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలు, బహిరంగ సభలకు పెద్ద ఎత్తున శ్రామికులు హాజరై తమ ఐక్యతను చాటారు. బహిరంగ సభలలో జరిపి మేడే ప్రత్యేకతను గుర్తు చేసుకోవటంతో పాటు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రజా పోరాటాల ఆవశ్యకతను వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలు మరింత ఉదృతం చేయనున్నట్లు తెలిపారు. అన్ని రంగాల ప్రజలూ పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

● అధికార పార్టీలో కలవరం

జిల్లాలోని అదికార పార్టీలో అంతర్మదనం మొదలైందనే అభిప్రాయం ఆ పార్టీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతోంది. గత ఆదివారం ఉద్యోగ సంఘాలలో ఒకటైన ఎపిజిఇఎ రాజమహేంద్రవరంలో సమావేశమైన ప్రత్యక్ష కార్యచరణ ప్రకటించిన విషయం విధితమే. ప్రభుత్వానికి ఉద్యోగులు వ్యతిరేకంగా ఉన్నారనే అభిప్రాయం ముఖ్య నేతలు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎస్ రాజారావును ప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేసింది. దీనిలో రాజకీయ కోణం ఉందని ప్రతిపక్షాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. తెదేపే అధ్యక్షులు చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైతీలుగా ఉన్న మాజీ ఎంఎల్సి ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డివాసులను కలిసిన విషయం విధితమే. చంద్రబాబుకు ములాఖత్ కల్పించినందుకే బదిలీ చేశారనే వదంతులు విన్పిస్తున్నాయి. మరో వైపు చంద్రబాబు అన్నదాతల కోసం రాష్ట్ర వ్యాప్త పోరును ప్రకటించారు. ఇంకో వైపు ఈ నెలలో మహానాడు జరగనుంది. ప్రతిపక్ష పార్టీ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున్న ప్రజలు హాజరు కావటంతో అదికార పార్టీలో కలవరం మొదలైంది.

మరో టౌన్ షిప్ కానున్న కొమరగిరి లే-అవుట్

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అభివృద్ధి చెందుతున్న కొమరగిరి లేఔట్ రానున్న రోజుల్లో మరో టౌన్షిప్గా అభివృద్ధి చెందబోతోందని అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు. హౌసింగ్డే లో భాగంగా శనివారం ఆయన గృహ నిర్మాణ, విద్యుత్,గ్రామీణ నీటి సరఫరా అధికారులతో కలిసి కొమరగిరి లేఔట్ సందర్శించారు. ప్రైవేట్ సంస్థ నిర్వహణలోని బ్రిక్ ఇండస్ట్రీని, లేఅవుట్ వద్ద విద్యుత్ శాఖ ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్ను, సబ్ స్టేషన్ నిర్మాణాలను పర్యవేక్షించారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వేగంగా ముందుకు వచ్చి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఏ డి సి నాగ నరసింహారావు సూచించారు. ఆయన వెంట హౌసింగ్ డిఇ కే సత్యనారాయణ రెడ్డి, విద్యుత్, గ్రామీణనీటి సరఫరా విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

కమనీయం శ్రీ పుష్పయాగం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా ఆఖరి రోజైన మంగళవారం స్వామి, అమ్మవార్ల శ్రీపుష్పయోగ మహోత్సవ జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాత్రి 8 గంటలకు రత్నగిరిపై వార్షిక నిత్యకళ్యాణ వెదికపై జరిగే పుష్పయోగ కార్యక్రమానికి పళ్లు, తీపిపదార్థాలు, పువ్వులు ఏర్పాటు చేయగా, ఆలయ ఇఒ ఎస్ ఆజాద్, చైర్మన్ ఐ.వి రోహిత్ లు పట్టువస్త్రాలు సమర్పించారు. పెండ్లి పెద్దలైన సీతారాముల సమక్షంలో వధూవరులైన స్వామి, అమ్మవార్లకు బ్రహ్మముడులు వేసి, ఊంజల్ సేవ చేశారు. శేషపాన్పుపై పవళిస్తున్న స్వామివారిని అమ్మవారు సేవిస్తున్నట్లుగా అలంకరించగా వారికి అనేక రకాల పండ్లు, తీపి పదార్థాలు నివేదనగా పెట్టారు. కార్యక్రమంలో ఎసి రమేష్ బాబు, ఇన్చార్జ్ పిఆర్ఒ రమణ, అధికారులు, యాత్రికులు పాల్గొన్నారు.

శ్రీ పుష్ప యాగ మహోత్సవంలో ఇఒ ఆజాద్, చైర్మన్ రోహిత్లు

పులి సంచారంపై వదంతులు

గ్రామస్తుల భయాందోళన : పులి కాదంటున్న అధికారులు

ప్రజాశక్తి - గండేపల్లి

ఏడాది క్రిందట పెద్ద పులి సంచారంతో హడలిపోయిన కాకినాడ జిల్లా ప్రజలకు ఇప్పుడు మరో అజ్ఞాత జంతువు సంచారంతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గండేపల్లి మండలం... మల్లేపల్లి, ఎస్.టి.రాజాపురం గ్రామంలో ఒక లేగదూడ దారుణంగా మరణించింది. దీంతో పాటుగా మరి కొన్ని పశువులపై ఆ జంతువు దాడిచేసిన గాయాలు ఉన్నాయి. అయితే ఆ జంతువు పాద ముద్రలను గుర్తించిన గ్రామస్తులు అవి చిరుతపులివిగా అనుమానిస్తున్నారు. దీంతో తమ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తోందని భయంతో రైతులు తమ పొలాల్లోకి వెళ్లటం మానేశారు. మరోవైపు అటవీశాఖ అధికారులు కూడా ఆ అజ్ఞాత జంతువు సంచరించిన ప్రాంతాల్లో పర్యటించారు. దాని పాదముద్రగలను సేకరించి ల్యాబ్కి పంపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువులను ఇంటి వద్దే కట్టుకోవాలని హెచ్చరించారు. కాగా అటవీశాఖ అధికారులు మాత్రం ఇది పులి కాదు వేరే జంతువు అని తెలియజేస్తున్నారు. పులి అయితే జంతువు మెడ మీద ముందుగా దాడి చేస్తుందని, మృతి చెందిన లేగ దూడ వీపుపై ఎటాక్ చేసి పేగులు లాగిందని తెలిపారు. ఏదేమైనా ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.

పాదముద్రలు, చనిపోయిన దూడను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

మండపేటలో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట

పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు మండపేట టోల్గేట్ వద్ద శనివారం స్వాధీనం చేసుకున్నారు. పిడిఎస్ బియ్యం రవాణా జరుగుతుందని ముందస్తు సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు టోల్గేట్ వద్దకు చేరుకుని వాహనాల తనిఖీలు చేపట్టారు. గుడివాడ పట్టణంలోని రెండు ప్రాంతాల నుంచి లారీలో 350 బస్తాలలో 17.5 టన్నుల బియ్యాన్ని కాకినాడకు తరలిస్తుండగా విజిలెన్స్ అధికారులు మండపేటలో స్వాధీనం చేసుకున్నారు. వీటిని ఎంఎల్ఎస్ పాయింట్ కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా బరాయమాన్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఎండీ.జమాలుద్దీన్, లారీ ఓనర్ ఐతే శ్రీకాంత్ లపై పట్టణ పోలీస్ స్టేషన్లో వీరిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎఎస్ఒ సుబ్బరాజు తెలిపారు. వీటి విలువ రూ.22లక్షల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ తనిఖిలలో డిఎస్పి ముత్యాల నాయుడు, ఇన్స్పెక్టర్ రమేష్, తహశీల్దార్ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - సీతానగరం

అప్పులు తీర్చలేక శనివారం బొబ్బిల్లంకలో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కాకర్ల త్రిమూర్తులు చిన రామాలయం దగ్గర నివసిస్తూ ఉండేవారు. హైదరాబాదులో రెండు రెస్టారెంట్లను నడుపుతున్నాడు. రెస్టారెంట్ నడపడానికి ఫోన్ యాప్ ద్వారా లోను పొందడమే కాకుండా తన ఫ్రెండ్స్ దగ్గర కూడా అప్పులు తీసుకున్నాడు. ఫోన్ యాప్ కి డబ్బులు కట్టి, ఫ్రెండ్స్ కు డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో హైదరాబాదు నుంచి వస్తు విజయవాడలో ఆగి గడ్డి మందు తెచ్చుకున్నాడు. తన స్వగ్రామమైన బొబ్బిలంకలో పురుగుమందును కూల్ డ్రింక్ లో కలుపుకుని తాగాడని స్థానికులు చెబుతున్నారు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతనిని రాజహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం త్రిమూర్తులు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

నరసింహమూర్తి చిత్రపటం వద్ద నాయకుల నివాళి

నరసింహమూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి -అయినవిల్లి

తొత్తరమూడి గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కుడిపూడి రాఘవమ్మ భర్త కుడిపూడి నరసింహమూర్తి (డబల్ ఎంఎమాస్టారు) 6 వ వర్ధంతిని ఆయన స్వగృహంలో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సిపిఎం కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొని నరసింహమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నరసింహమూర్తి పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.శంకర్ కుమార్, కుడిపూడి రాఘవమ్మ, సుందర్, నరసింహ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యంత్రాంగం

బాధిత కుటుంబాలకు పలువురు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇవి..

ఆలమూరు పేదరికంతో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతూ సరైన వైద్యం చేయించుకోలేని స్థితిలో జీవనం సాగిస్తున్న మండల కేంద్రానికి చెందిన గండేటి దుర్గకు కోపనాతి శ్రీనివాసరావు(కెఎస్ఆర్), ఆయన మిత్రమండలి కలసి మొత్తం రూ.42,800 శనివారం అందజేశారు. కెఎస్ఆర్ మాట్లాడుతూ ముఖ్యంగా అమెరికాలో ఉన్న మిత్రుడు చేకూరు శ్రీనివాస్ తో పాటుగా స్థానిక మిత్రులు కొమ్మిశెట్టి శ్రీను, నార్కేడిమిల్లి వెంకన్నబాబు భాధితురాలకి సాయం చేయడానికి ముందుకు వచ్చారని తెలిపారు.

ఆలమూరులో బాధితురాలికి నగదు అందిస్తున్న దృశ్యం

అయినవిల్లి పేద కళాకారుని కుమార్తె వివాహానికి అబ్బిరెడ్డి ఫౌండేషన్ శనివారం ఆర్థిక సాయం అందజేసింది. తొత్తరమూడి గ్రామానికి చెందిన గరగల నృత్యం చేసి కుటుంబాన్ని పోషించే పేద కళాకారుడు చింతా యేసు అర్జున ఫిట్స్ వ్యాధితో అనారోగ్యానికి గురయ్యాడు. ఈ కారణంగా.ఆయన నాలుగవ కుమార్తె వివాహ ఖర్చుల కోసం ఆర్థిక సహాయమె మాజీ డిసిసిబి డైరెక్టర్ అంకం వీర్రాజు అభ్యర్థన మేరకు అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపునాడు అధ్యక్షులు అబ్బిరెడ్డి సురేష్ స్పందించారు. వివాహ ఖర్చులకు శనివారం తొత్తరమూడి వీవర్స్ కమ్యూనిటీ హాల్లో ఆ పేద కుటుంబానికి రూ.10వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో తొత్తరమూడి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పడవల హేమనాగసుందరరావు, పడవల తులసీరావు, ఎకె.స్వామి, పడవల పార్థివ నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పడవల వీరభద్రుడు, పుల్లేటికుర్తి ఏసు, బళ్ళ లోకేష్ కుమార్, పేరిశెట్టి చిన్న పాల్గొన్నారు.

తొత్తరమూడిలో చెక్కు అందిస్తున్న అబ్బిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు

న్యాయ అవగాహనా సదస్సు

ప్రజాశక్తి- రామచంద్రపురం

మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. కేశవానంద భారతి కేసు తీర్పు వచ్చి శనివారానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ న్యాయ అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీ మోహన వెంకటరమణ, కార్యదర్శి వాడరేవు సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు పి.సత్య నారాయణ, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్ల పథ్వీ రామయ్య, మాజీ ఎజిపి కాలు కురచ వీర వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తదితరులు

రూరల్ ఎంఎల్ఏ అనుచరులే దొంగ పట్టాల సృష్టికర్తలు

వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ రూరల్ ఎంఎల్ఏ కురసాల కన్నబాబు అనుచరులైన కోరాడ దుర్గాప్రసాద్, ప్రగడ (కరాటి) రాము, ఆకుల సత్తిబాబులు కలిసి కాకినాడ రూరల్ మండలంలోని చిన్న స్వామి నగర్లో నకిలీ ఇళ్ల పట్టాలను సృష్టించి సుమారు మూడు కోట్ల రూపాయలను పేదల నుంచి దోచుకున్నారని ఆరోపిస్తూ వీరిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఇళ్ల పట్టాల అక్రమ వ్యవహారంలో వీరిపై చర్యలు తీసుకోవాలని సుమారు రెండు నెలల క్రితం ముందే తాము వెళ్లి రూరల్ ఎంఎల్ఏ కన్నబాబుకు తెలియజేసినా తాత్సారం చేశారని, అందువల్ల ఈ వ్యవహారంలో కన్నబాబు పాత్ర ఉందని వారు ఆరో పించారు. శనివారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో కాకినాడ రూరల్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, కొండా వినాయక్లు ఈ వ్యవహారంపై విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వారు మాట్లాడుతూ 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో చిన్న స్వామి నగర్లో సుమారు 63 ఇళ్ల స్థలాల పట్టాలను ఎంఎల్ఏ కన్నబాబు అనుచరులైన వారు 93 పట్టాలుగా రూరల్ తహశీల్దార్ ఇచ్చినట్లుగా సంతకాన్ని ఫోర్జరీ చేసి సృష్టించారన్నారు. ఈ విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా రూరల్ తహశీల్దార్ నుండి సమాచారం సేకరించగా తాను ఎటువంటి ఇళ్ల పట్టాలను ఇవ్వలేదని సమాధానం ఇచ్చినట్లు వారు చెప్పారు. స్థానికంగా తహశీల్దార్ ఇచ్చినట్లుగా పట్టాలు సృష్టించిన దుర్గాప్రసాద్, రాము, సత్తిబాబులపై కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కాకినాడ అర్బన్ తహ శీల్దార్ పేరిట వేరే పట్టాలు సష్టించి ఇళ్ళ నిర్మాణంకి సంబంధించి రుణాలను కూడా దుర్గాప్రసాద్, రాము, సత్తిబాబులు దోచుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్తో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులకు, ఇతర శాఖల అధికారు లకు ఫిర్యాదు చేస్తామని దాసు, వినాయక్లు చెప్పారు. సమావేశంలో టిడిపి నాయకులు గొల్లకోట బాబ్జి, పామర్తి కోటి, వి జ్యోతి పాల్గొన్నారు.

కిమ్స్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ విజయవంతం

ప్రజాశక్తి-అమలాపురం

విపత్తు నిర్వహణ సంసిద్ధతా కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీస్, అగ్నిమాపక విభాగాల సహకారంతో కిమ్స్ హాస్పిటల్ "డిసాస్టర్ మానేజ్మెంట్ మాక్ డ్రిల్" విజయవంతంగా నిర్వహించి నట్లు సిఇఒ డాక్టర్ బాలాజీ తెలిపారు. విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ ద్వారా నిజంగా విపత్తు వచ్చినపుడు తక్కువ సమయంలో ఎక్కువ మంది ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడి తగిన చికిత్స అందించగలమని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుబ్బారావు తెలిపారు. రూరల్ ఎస్.ఐ. పరదేశి మాట్లాడుతూ ఇటువంటి మాక్ డ్రిల్ కార్యక్రమాలు చాలా అవసరమన్నాయరు. కిమ్స్ వైద్యులు డాక్టర్ శరణ్య డాక్టర్ రాజీవ్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ మాక్ డ్రిల్ విజయవం తమైనందుకు కార్యక్రమంలో పాల్గొన్నవారిని కిమ్స్ చైర్మన్ కెవివి.సత్యనారా యణ రాజు, ఎండి. రవికిరణ్ వర్మ అభినందించారు.

మాక్డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలంలోని పాత ఇంజరం గ్రామ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీని మండల అభివృద్ధి డి.రాంబాబు శనివారం పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పనులను లబ్ధిదారులు, గృహ నిర్మాణ శాఖ అధికారు లను అడిగి తెలుసు కున్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లబ్ధిదారులు త్వరిత గతిన ఇల్లు నిర్మించు కునే విధంగా వారికి వాలంటీర్లు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ శంకర్, విద్యుత్ శాఖ జి.సోమేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ పి.గోవర్ధనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పూర్తిచేయాలి

ప్రజాశక్తి-మండపేట

కేశవరంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులను వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ త్వరితగతన నిర్మాణ పనులు పూర్తి చేసి భవనాలను వినియోగం తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు అన్నందేవుల కృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాస్పోర్టు పోయినది

చాగల్లు మండలం, దారవరం గ్రామం, డి.నెం.2-61/ఎ, కాపురస్తురాలు, గున్నాడ అచ్చుమ్మ, భర్త: చిన శ్రీను అను నాయొక్క పాస్పోర్టు నెం.ఎల్4040351 ది.14.04.2023న నా యొక్క స్వగ్రామంలో అనగా దారవరంలో ఇల్లుమారుతుండగా నా యొక్క పాస్ పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

గున్నాడ అచ్చుమ్మ, భర్త: చిన శ్రీను
ఫోన్: 7671871979

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, గుండెపూడి గ్రామానికి చెందిన రుద్రరాజు మల్లపురాజు, S/o. సీతారామరాజు ది. 10-01-23 తేదీన గుండెపూడి నుండి అల్లవరం ఎస్బిఐ బ్యాంక్కు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు గుడ్డివాని చింత నుండి గుండెపూడి రోడ్డు మార్గ మధ్యలో నాకు చెందిన ఒరిజినల్ దస్తావేజు రి.సర్వే నెంబర్ 659/7సి పడిపోయినది. ఎవరికైనా దొరికినట్లయితే క్రింది అడ్రస్కు అందజేయగలరు.

అడ్రస్: రుద్రరాజు మల్లపురాజు
గుండెపూడి గ్రామం, అల్లవరం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఫోన్ నెంబర్: 96184 86313

పురపాలక సంఘ కార్యాలయము, కొవ్వూరు

ఆర్.ఓ.సి. నెం. 70(4)/2023/ఇ1 తేది.05-05-2023

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ పరిధిలో పురపాలక సంఘ సాధారణ నిధులతో మొత్తము రూ. 4.20 లక్షల అంచనా విలువ గల (1) పనిని చేయుటకు టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు: http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.05-05-2023న సాయంత్రం గం|| 4.30 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.22-05-2023న సాయంత్రం గం|| 4.30 వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.22-05-2023న సాయంత్రం గం|| 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.22-05-2023న సాయంత్రం గం|| 6.00 నుండి

సం/- బి.శ్రీకాంత్
కమిషనరు, కొవ్వూరు పురపాలక సంఘము

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కషి చేయాలని మంత్రి విశ్వరూప్ అన్నారు. ఇంజరం పంచాయతీ అరటికాయలంకలో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన ఎంఎల్ఏ పొన్నాడ సతీష్ కుమార్, ఎంఎల్సి పండుల రవీంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE : KAKINADA
A.S. No. 100 of 2020

Between :
PEDDIREDDI ADISWARI ...Appellant
and
1) TADI SRINIVASA REDDY
2) JAKKAMSETTI SRI PHANI ...Respondents

To,
R1 : Tadi Srinivasa Reddy
S/o. Satyanarayana Reddy
Hindu, 40 Yrs., Business
D.No. 2-57-4/1, Degala Venkayya Street
Opp. Santhinagar Park
Santhinagar, Kakinada.
R2 : Jakkamsetti Sri Phani,
D/o. Nageswara Rao, 37 Yrs.
Block No. 62, GF 08,
Rajeev Gruhakalpa
Dairy Farm Center, Kakinada.

In the above matter the petitioner filed this petition against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **20-06-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L
ADVOCATES
KAKINADA. Cell: 9866191397

IN THE COURT OF THE 7th ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 1047 of 2022

Between :
CANARA BANK,
Nagamallithota, Kakinada
rep. by its Authorized Attorney ...Plaintiff
and
REDDY RAMA SURYA CHANDRA ...Defendant

To,
Reddy Rama Surya Chandra
S/o. Reddy Venkata Subba Rao
D.No. 32-2-5B, Jonnada Vari Street,
Cinema Road, Kakinada.

In the above matter the plaintiff filed this suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **14-06-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L
ADVOCATES
KAKINADA. Cell: 9866191397